TELTEL/2023/87917

# జనం వెలుగు

www.janamvelugu.com, janamvelugu2023@gmail.com
అనునిత్యం అక్షరసత్యం

సంచిక: 21 | సంపుటి: 03 | ఎడిటర్: సీతార్ల సురేష్ | మంగళవారం 8 ఏప్రిల్ 2025 | పేజీలు: 8

విలేఖర్లు కావలెను

జనం వెలుగు న్యూస్ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా అన్ని ప్రాంతాలనుండి జిల్లా మరియు మండల విలేఖరులు కావలెను

ఆసక్తి కలవారు వెంటనే సంప్రదించండి

9603322119

## హెచ్ సి యు విద్యార్థులపై వెంటనే కేసులు ఉపసంహరించండి

### పోలీసు అధికారులకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఆదేశం



**జనం వెలుగు, హైదరాబాద్ ఏప్రిల్ 7:-** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులపై నమోదు చేసిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు పోలీసు అధికారులను ఆదేశించారు. సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయంలో హెచ్ సి యు టీచర్స్ అసోసియేషన్, సివిల్ సొసైటీ గ్రూప్స్ తో సబ్ కమిటీ సభ్యులైన మంత్రులు దుదిల్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో కలిసి చర్చల తదుపరి డిప్యూటీ సీఎం ఆదేశాలు జారీ చేశారు. జ్యుడిషియల్ రిమాండ్ లో ఉన్న ఇద్దరు విద్యార్థులకు సంబంధించి కేసుల ఉపసంహరణకు వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. కేసుల ఉపసంహరణ క్రమంలో ఎటువంటి న్యాయపరమైన సమస్యలు ఉత్పన్నం కాకుండా పోలీస్ అధికారులకు తగు సూచనలు చేయవలసిందిగా న్యాయశాఖ అధికారులను ఆదేశించారు.

## తాళ్ళ రాంపూర్ విడిసిని రద్దు చేయాలి

### తెలంగాణ బిసి గ్రాడ్యుయేట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు అబ్బగోని అశోక్ గౌడ్ డిమాండ్



**జనం వెలుగు, బాల్కొండ:-** నిజామాబాద్ జిల్లాలోని బాల్కొండ నియోజకవర్గంలోని ఏర్గట్ల మండలంలోని తాళ్ళ రాంపూర్ గ్రామంలో దాదాపు 16 మంది గీత కార్మికులను బహిష్కరించడం అమానుషమని రోజురోజుకు పెరుగుతున్న విడిసిల నియంతృత్వ పాలనను అంత మొందించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని తెలంగాణ బిసి గ్రాడ్యుయేట్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు అబ్బగొని అశోక్ గౌడ్ డిమాండ్ చేశాడు. గీతా కార్మికులు ఎస్సి, ఎస్టి, బిసిలతో కలిసి జీవనాభివృద్ధి కోసం పని చే స్తుండగా వారి పనులకు భంగం కలిగిస్తూ అవమానపరచడమే కాకుండా గ్రామం నుండి బహిష్కరించి నందుకు విడిసిసిపై తగిన చర్య తీసుకోవాలని కలెక్టర్ కు ఫిర్యాదు చేయడం జరిగిందని అశోక్ గౌడ్ తెలిపాడు. శ్రీరామనవమి పర్వది నాన గౌడ సోదరులు కుంకుమార్చ నలో భాగంగా కుంకుమార్చన చేయడానికి ఆలయంలో కూర్చొని అన్ని సిద్ధం చేసుకుని వచ్చారని బయటకు గెంటి వేయడం పట్ల ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశాడు. భారతదేశంలో స్త్రీకి ప్రత్యేక గౌరవాన్ని కల్పించాలని మన సాంప్ర దాయంలో ఉన్నదని దాన్ని పక్కన పెట్టి విడిసి ఇలాంటి దుశ్చర్యకు పాల్పడడం సిగ్గచేటని ఆయన అన్నాడు. భారత రాజ్యాంగంలో ఒక వార్డ్ మెంబర్ కు కానీ గ్రామ సర్పంచ్ గాని ఓటు హక్కుతో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కల్పించారని ఆయన తెలిపాడు. దీనిని విడిసి సభ్యులు తప్పుతో పట్టించే విధంగా కులాల మధ్య చిచ్చు పెట్టే విధంగా గ్రామస్తులను రెచ్చగొడుతున్నారని ఇది సరైన పద్ధతి కాదని తీవ్రంగా ఆయన హెచ్చరించాడు. ఎవరైతే విడిసి సభ్యులుగా ఉన్నారో ఆ కమిటీని తక్షణమే రద్దుచేసి వారిని కస్టడీలోకి తీసుకోవాలని ఆర్మూర్ ఏసిపికి ఆయన ఫిర్యాదు చేశాడు. గీత కార్మికులకు, గౌడ కులస్తులకు తగిన బందో బస్తు ఏర్పాటు చేయాలని, వారికి ప్రాణహాని ఉందని,గ్రా మంలో 144 సెక్షన్ విధించాలని, పికెటింగ్ ఏర్పాటు చేయాలని ఆర్మూర్ ఏసీపిని అశోక్ గౌడ్ కోరాడు. వెంటనే తాళ్ళ రాంపూర్ లో విడిసి వ్యవస్థను రద్దు చేయాలని,గీత కార్మికులకు న్యాయం చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని, కేంద్ర ప్రభు త్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ బీసీ గ్రాడ్యుయేట్స్ ఫోరం రాష్ట్ర ఉపాధ్య క్షుడు సూరినీడ దశరథ్, సాయన్న, నర్సాగౌడ్, తదితరులు ఎస్సీ ఎస్టీ బీసీలు పాల్గొన్నారు.

## సనాతన హిందూధర్మం ఎంతో గొప్పది

### మాజీ మంత్రి బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి



**జనం వెలుగు, బాల్కొండ:-** ప్రపంచంలోనే సనాతన హిందూ ధర్మం ఎంతో గొప్పదని మాజీ మంత్రి బాల్కొండ ఎంఎల్ఏ వేముల ప్రశాంత్ రెడ్డి అన్నాడు. బాల్కొండ నియోజకవర్గంలోని వేల్పూరులోని జంబియన్ హన్మాన్ దీక్షా భక్తులకు సోమవారం బిక్ష (అన్నదానం) ను ఆయన నిర్వహించాడు. జంబియన్ హన్మాన్ ఆలయం వద్ద భక్తుల దీక్ష సందర్భంగా ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించాడు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడాడు. సకల కోటి మానవాళి రక్షణ కోసం, మన అందరికి కోసం, పక్కవాడికి కూడా నష్టం జరుగకుండా ఉండటానికి ఆదుకునే దిశలో మానవ జీవితంలో పరివర్తన రావటానికి హిందూ ధర్మంలో మార్గాలు ఉన్నాయని ఆయన అన్నాడు. ఇవాళ మన హిందూ ధర్మాన్ని పాటిస్తు సకల మానవాళికి సుఖఃశాంతులు కలగాలని ఆ భగవంతుడైన ఆంజనేయుని ప్రార్థిస్తున్నారని ఆయన తెలిపాడు. ఈ బిక్ష కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ గ్రామాల నుండి హనుమాన్ దీక్ష చేపట్టిన భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన భజన కార్యక్రమం స్థానికులను ఎంతో ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని బిఆర్ఎస్ నాయకులు, హనుమాన్ దీక్ష భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ఆహారకల్తీ రెండో స్థానంలో తెలంగాణ

### నాలుగో స్థానంలో ఆంధ్రప్రదేశ్:

**జనం వెలుగు, హైదరాబాద్:-** ఆహార కల్తీలో దక్షిణాది రాష్ట్రాల్లో తెలంగాణ రెండో స్థానంలో నిలిచింది ఆహార భద్రత అధికారులు గత నాలుగేళ్లలో దేశవ్యాప్తంగా సేకరించిన ఆహార నమూనాల్లో సగటున 22 శాతం కల్తీవే ఉండటం గమనార్హం. 2021-24 మధ్య దేశవ్యాప్తంగా సేకరించిన ఆహార పదార్థాల నమూనాలు, అందులో కల్తీవిగా తేలిన నమూనాల వివరాలను కేంద్ర వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమశాఖ రాష్ట్రాల వారీగా ఇటీవల పార్లమెంటుకు నివేదించింది. ఈ లెక్కల ప్రకారం ఆహార కల్తీలో దక్షిణాది రాష్ట్రాల్లో తెలంగాణ రెండోస్థానంలో నిలిచింది. తెలంగాణలో సేకరించి పరీక్షించిన ప్రతి 100 నమూనాల్లో 14 కల్తీ ఆహారంగా తేలుతున్నాయి. తమిళనాడు 20 శాతం సగటుతో దక్షిణాది రాష్ట్రాల్లో అగ్రస్థానంలో ఉంది. కేరళ 13.11 శాతం, ఆంధ్రప్రదేశ్ 9 శాతం, కర్ణాటక 6.30 శాతంతో వరుసగా తర్వాత స్థానాల్లో నిలిచాయి.

## తెలంగాణ ద్రోహులపై బిఆర్ఎస్ కు తప్పని పోరాటం

### పాతికేళ్ళ బిఆర్ఎస్ రజతోత్సవ సమారోత్సవం.

### బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, ఆర్మూర్ మాజి ఎంఎల్ఏ జీవన్ రెడ్డి


**జనం వెలుగు, ఆర్మూర్:-** 60 ఏండ్ల ఆంధ్ర పాలకులతో 14 ఏండ్ల సుదీర్ఘ పోరాటంతో సాధించుకున్న తెలంగాణలో ప్రస్తుతం తెలంగాణ ద్రోహులతో పోరాటం చేయాల్సిన పరిస్థితి బిఆర్ఎస్ కు దాపురించిందని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ఆర్మూర్ మాజి ఎంఎల్ఏ జీవన్ రెడ్డి అన్నాడు. ఆర్మూర్ మున్సిపాలిటీలోని పెర్కిట్ ఎంఆర్ గార్డెన్ లో సోమవారం ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ రజతోత్సవ సన్నాహక సమావేశంలో పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి ఆయన ప్రసంగించాడు. ఈ నెల 27 న వరంగల్ లో నిర్వహించనున్న బిఆర్ఎస్ రజతోత్సవ బహిరంగ సభను విజయవంతం చేయాలని ఆయన కార్యకర్తలను కోరాడు. రైతు బంధు, రైతు భీమ, వ్యవసాయానికి నాణ్యమైన కరెంటును అందించిన చరిత్ర కేసిఆర్ దేనని ఆయన తెలిపాడు. గతంలో కేసిఆర్ హయాంలో హామీలు ఇవ్వకపోయిన 13 లక్షల మంది పేదింటి ఆడపిల్లలకు 11 వేల ఖర్చు పెట్టి కళ్యాణ లక్ష్మి పథకం అమలు చేసిన ఘనత కేసిఆర్



దేనని ఆయన అన్నాడు. కాంగ్రెసు పాలనలో తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తు ప్రశ్నార్థ కంగా మారిందని ఆయన ఆందోళన వ్యక్తం చేశాడు. గత అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన 420 హామీల అమలులో కాంగ్రెసు సర్కార్ ఘోరంగా విఫ లమయ్యిందని ఆయన అన్నాడు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి రాజేశ్వర్ రెడ్డి, బిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పూజ నరేందర్, నంది పేట్ మండల అధ్యక్షుడు మచ్చర్ల సాగర్, కౌన్సిలర్లు గంగా మోహన్ చక్రు, లింబాద్రి గౌడు, మాజి ఎంపిటిసి సభ్యులు మాస్త ప్రభాకర్, వాకిడి సంతోష్ రెడ్డి, మాజి ఎంపిపి ఉపాధ్యక్షులు సుక్కి సుధాకర్, దేవేందర్, మాజి పిఏసిఎస్ చైర్మన్ కార్తీక్ రెడ్డి, నక్కల భూమేష్, వెల్మల రాజన్న, శ్రీనివాస్ గౌడ్ తదితర బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద ప్రాంతాలను సందర్శించండి

### భారత యువతకు బిల్ గేట్స్ సూచన




**జనం వెలుగు,** మైక్రోసాఫ్ట్ సహవ్యవస్థాపకుడు బిల్ గేట్స్ భారత యువతకు ప్రేరణాత్మక సూచన చేశారు. ఒక పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, యువత ఎక్కువగా ప్రయాణాలు చేయాలని, ముఖ్యంగా పేదలు నివసించే ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. అక్కడి జీవితాలను దగ్గరుండి గమనించడం వల్ల వారి దృక్కోణం విస్తరించడమే కాకుండా, సమాజాన్ని గంభీరంగా అర్థం చేసుకునే అవకాశం లభిస్తుందని అన్నారు. ఈ అనుభవాలు వ్యక్తిగత అభివృద్ధికి తోడ్పడతాయని గేట్స్ తెలిపారు.

TELTEL/2023/87917
జనంవెలుగు
www.janamvelugu.com, janamvelugu2023@gmail.com
అనునిత్యం అక్షరసత్యం
మంగళవారం 8 ఏప్రిల్ 2025



# సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాసంస్థల్లోని అక్రమాలపై చర్యలు తీసుకోవాలి

### అదనపు కలెక్టర్ కి వినతి పీ.డీ.ఎస్.యు. ఆధ్వర్యంలో



**జనం వెలుగు, నిజామాబాదు:-** బాసర జోన్ 2 పరిధిలో నిజామాబాద్ జిల్లాలో కంజర, ధర్మారం 'బి' పాఠశాలల్లో కంప్యూటర్ టీచర్ల ఐసిటీల అక్రమ నియామకాలపై, జోనల్ ఆఫీస్ కేంద్రంగా డిప్యూటేషన్ లో వచ్చిన ఔట్సోర్సింగ్ డీఈవో (డాటా ఎంట్రీ ఆపరేటర్) రంజిత్ అవినీతిపై విచారణ చేపట్టాలని జిల్లా అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా పి డి ఎస్ యు జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ కర్క గణేష్ మాట్లాడుతూ గత నవంబర్ 2024 లో ఔట్ సోర్సింగ్ కంప్యూటర్ టీచర్ల డిప్యూటేషన్ రద్దయినా కూడా కంజర పాఠశాలలో కంప్యూటర్ టీచర్ నాగరాజుని ఔట్ సోర్సింగ్ నుండి హానరోరియంలోకి మార్చి విద్యార్థులకు తీవ్రనష్టం చేస్తున్నారన్నారు. సంవత్సరం పైగా పాఠశాలకి గైర్హాజరు కావడం, వచ్చినా విద్యార్థులకు కంప్యూటర్ క్లాసులు బోధించకుండా, నిబంధనలను ఉల్లంఘిస్తూ సంవత్సరం తరువాత మళ్ళీ అదే పాఠశాలలో డిప్యూటేషన్ ఇవ్వడం జరిగిందన్నారు. డిప్యూటేషన్ అనుమతి ఇచ్చిన ప్రిన్సిపల్ పైన, అనుమతి ఇచ్చిన అధికారులపైన కూడా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల డిప్యూటేషన్ రద్దు అయినప్పటికీ నాగరాజును పనిచేసే పాఠశాలకు పంపించకుండా, మళ్లీ అదే కంజర పాఠశాలలో ఐ సి టీ నాగరాజుని ఔట్ సోర్సింగ్ నుండి హానరోరియం కి మార్చి, నిబంధనలకు విరుద్ధంగా పనిచేయడానికి అనుమతి ఎందుకు ఇచ్చారని, విద్యార్థులకు కంప్యూటర్ సబ్జెక్ట్ బోధించకుండా అక్కడ కొనసాగుతున్న, వెంటనే విధుల నుండి బహిష్కరించాలని డిమాండ్ చేశారు. దీనికి సహకరించిన బాన్సువాడ గురుకుల పాఠశాల నుంచి డిప్యూటేషన్ లో జోనల్ ఆఫీస్ లో పనిచేస్తున్న డీఈఓ రంజిత్ ను విధులనుంచి తొలగించాలని, పూర్తి స్థాయిలో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ మధ్యకాలంలో గ్రూప్ 4 ఫలితాల తర్వాత గురుకుల విద్యాసంస్థల్లో జూనియర్ అసిస్టెంట్ల నియామకాలు చేపట్టడం జరిగిందని తెలిపారు. జోనల్ ఆఫీస్ ఉన్నటువంటి ధర్మారం 'బి' పాఠశాలలో కూడా కొత్త ఉద్యోగులు రావడం ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఆ పదవిలో నుంచి వెళ్లాల్సి రావడం సహజమే అయిన ఇన్చార్జి ప్రిన్సిపల్ స్వలాభం కోసం అక్కడ ఉన్న అడిషనల్ డీఈవో ప్రవీణ్ ని కాపాడడం కోసం అక్కడే పనిచేస్తున్న కంప్యూటర్ టీచర్ పాఠశాలకి నాలుగు కిలోమీటర్ల దూరంలో తన నివాసం ఉన్నప్పటికీ) అపూర్వ టీచర్, ఒక మహిళ అని కూడా చూడకుండా 90 కిలోమీటర్ల దూరంలో ఉన్న తాడ్కోల్ గురుకుల పాఠశాలకి పంపించడం అక్రమమైందన్నారు. ఏఅక్రమాలు జరగకుండానే ఏ విధి విధానాలు లేకుండానే, అడిషనల్ డీఈఓ ప్రవీణ్ ని కంప్యూటర్ టీచర్ గా మార్చడం సొసైటీ విలువలకే విరుద్ధమైనదిగా భావించి దానికి కారణమైన ప్రిన్సిపాల్ ని, అనుమతి ఇచ్చిన పై అధికారులను తక్షణమే విదుల నుంచి తొలగించాలని, దీని వెనుక ఉండి నడిపించిన డిప్యూటేషన్ లో జోనల్ ఆఫీస్ లో పనిచేస్తున్న ఔట్సోర్సింగ్ డిఈఓ రంజిత్ ని తక్షణమే విదుదల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. ఔట్ సోర్సింగ్ కంప్యూటర్ టీచర్ ల డిప్యూటేషన్ రద్దు అయిన దాదాపు నెల తరువాత ధర్మారం (బి) ప్రవీణ్ నియమకాన్ని చేయడం ఇంకా సొసైటీ నియమావళికి విరుద్ధమైనదిగా భావించి దానికి కారణమైన అందరిపై చర్యలు తీసుకుని వెంటనే ఉద్యోగం నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. జోనల్ ఆఫీసుల్లో గ్రూప్ 4 ఉద్యోగులను నియమించాలని, జోనల్ 2 ఆఫీస్ లో పనిచేసే డీఈఓ(డాటా ఎంట్రీ ఆపరేటర్) రంజిత్ వచ్చినప్పటినుండి ఇప్పటివరకు ప్రతిబిల్లుపై విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. కంప్యూటర్ టీచర్లను విద్యార్థులకు పాఠాలు బోధించే విధంగా చర్యలు తీసుకోవాలని, పాఠాలు బోధించని కంప్యూటర్ టీచర్లను విధులనుండి తొలగించాలన్నారు. పాఠశాల విద్యార్థుల నుండి సమస్యలను తెలుసుకోవడానికి, ప్రతి పాఠశాలలో సూచన బాక్స్ ను ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు భాను ప్రియ, వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# విసిడికి విరుద్ధంగా పి.ఎస్ ను ముట్టడించిన గౌడజనం

### గౌడ జాతిని హిందూ మందిరంలోకి నిరాకరణ

**జనం వెలుగు, నిజామాబాదు:-** నిజామాబాదు జిల్లాలోని ఆర్మూర్ బాల్కొండ నియోజకవర్గాల్లోని అనేక గ్రామాల్లో గత ఎన్నో ఏళ్ళుగా విడిసిల ఆధిపత్య తీరు అడ్డు అదుపులేకుండా పోతున్నాయి. తోడుగా అగ్రకుల రాజకీయ నాయకులు నిమ్మకు నేరేత్తినట్లు వ్యవహరిస్తున్నారని పలు గ్రామస్తులు తీవ్ర ఆగ్రహంతో ఉన్నారు. అందులో భాగంగానే ఏర్గట్ల మండలం తాళ్ళారాంపూర్ గ్రామం లోని గౌడ కులస్తుల ఈతకల్లు విషయమై వీడీసీ సభ్యులకు మధ్య గత కొంత కాలం నుంచి గొడవలు జరిగాయి. ఇట్టి అంశంపై ఏర్గట్ల పోలీస్ స్టేషన్లో గీతాకార్మికులు పలువురిపై కేసులు పెట్టారు. అయితే వాటిని సాకుగా చేసుకొని ఆధిపత్య కక్షతో ఆదివారం రామనవమి కావడంతో హిందూ ఆలయంలో పూజలు నిర్వహించడం కోసం వెళ్లిన "గౌడ మహిళల్ని గుళ్ళోకి రావద్దంటు మీకు పూజలు నిర్వహించనని" అర్చకులు (బ్రాహ్మణులు) ఖరాఖండిగా చెప్పి వెనక్కి పంపారు. ఇది అన్యాయం. తమ ఆధ్యాత్మిక హక్కు నిరాకరణ. దీనికి జవాబుగా వందల సంఖ్యలో గౌడజాతి జనం తమ గ్రామం నుంచి భారీ ఊరేగింపుతో తరలి వచ్చి పోలీస్ స్టేషన్ (పి.ఎస్)ను ముట్టడించారు. హిందూ పండగ రోజున రామాలయంలో



కుంకుమార్చన చేయనీయకుండా తమ ఆధ్యాత్మిక హక్కును, మానసికంగా అవమానపర్చిన పూజారులపై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవాలని ఆందోళనకారులు డిమాండ్ చేశారు. అదేవిధంగా రాజ్యాంగ విరుద్ధమైన గ్రామ వీడీసీని తక్షణమే రద్దు చెయ్యాలని స్టేషన్ ఎదుట బైఠాయించారు. మహిళల న్యాయ పోరాటానికి జిల్లా అంబేద్కర్ సంఘాలు, బీసీ సంఘాలు మద్దతు పలికాయి.

## ప్రజావాణికి 70 ఫిర్యాదులు



**జనం వెలుగు, నిజామాబాద్, ఏప్రిల్ 07 :** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 70 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్లు అంకిత్, కిరణ్ కుమార్, జెడ్పీ సీఈఓ సాయాగౌడ్, డీపీఓ శ్రీనివాస్, నిజామాబాద్ ఆర్డీఓ రాజేంద్రకుమార్, మెప్మా పీ.డీ రాజేందర్, నిజామాబాద్ ఏసీపీ రాజా వెంకట్ రెడ్డిలకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ లో ఉచిత అంబలి పంపిణీని ప్రారంభించిన కలెక్టర్



**జనం వెలుగు, నిజామాబాద్, ఏప్రిల్ 07:** తెలంగాణ నాన్ గెజిటెడ్ అధికారుల సంఘం (టీఎన్జీఓ) జిల్లా శాఖ ఆధ్వర్యంలో సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్)లో నెలకొల్పిన ఉచిత అంబలి పంపిణీ కేంద్రాన్ని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. చల్లని తాగునీటితో పాటు ఉచితంగా అంబలి పంపిణీకి చొరవ చూపడం అభినందనీయమని టీఎన్జీఓ సంఘాన్ని అభినందించారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం గొప్ప విషయం అని అన్నారు. కలెక్టరేట్ ఉద్యోగులతో పాటు వివిధ పనుల కోసం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయానికి వచ్చే వారికి ప్రస్తుత వేసవిలో అంబలి కేంద్రం ఎంతో ఉపశమనాన్ని అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీఓల సంఘం జిల్లా అధ్యక్షుడు సుమన్, కార్యదర్శి శేఖర్, రాష్ట్ర నాయకుడు గైని గంగారాం తదితరులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న ఆర్మీ పారా గ్లైడింగ్ విన్యాసాలు పారామోటర్ ఎక్స్ పెడిషన్ యాత్రకు స్వాగతం పలికిన అదనపు కలెక్టర్

**జనం వెలుగు, నిజామాబాద్, ఏప్రిల్ 07 :** జిల్లా కేంద్రంలోని గిరిరాజ్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో సోమవారం సాయంత్రం ఆర్మీ అధికారుల నేతృత్వంలో నిర్వహించిన పారా గ్లైడింగ్ విన్యాసాలు ఆకట్టుకున్నాయి. 250వ ఏటీసీ కార్ప్స్ డే ను పురస్కరించుకుని సికింద్రాబాద్ ఆర్మీ కంటోన్మెంట్ ఆధ్వర్యంలో పారా మోటార్ ఎక్స్ పెడిషన్ -2025 పేరుతో యాత్రను చేపట్టారు. దేశ రాజధాని ఢిల్లీ నుండి ప్రారంభం అయిన ఈ యాత్ర ఆగ్రా, కాన్పూర్, ఝాన్సీ, సాగర్, జబల్పూర్, పుల్గాం ల మీదుగా సాగుతూ, సోమవారం సాయంత్రం నిజామాబాద్ నగరానికి చేరుకుంది. ఈ యాత్రకు జిల్లా యంత్రాంగం తరపున అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ఇతర అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జీ.జీ కళాశాల మైదానంలో సికింద్రాబాద్ ఆర్మీ కంటోన్మెంట్ లెఫ్టినెంట్ కల్నల్ అమృత్ నేతృత్వంలో నిర్వహించిన పారా గ్లైడింగ్ విన్యాసాలు అలరింపజేశాయి. ఎన్.సీ.సీ క్యాడెట్లకు, యువతీ యువకులకు పారా గ్లైడింగ్ పట్ల ప్రయోగాత్మకంగా అవగాహన కల్పిస్తూ, ఆసక్తిని పెంపొందింపజేశారు. ఈ యాత్రకు స్వాగతం పలికిన వారిలో డీ.ఎస్.ఓ అరవింద్ రెడ్డి, సివిల్ సప్లైస్ డీ.ఎం శ్రీకాంత్ రెడ్డి, పోలీసు అధికారులు, ఎన్.సీ.సీ అధికారులు ఉన్నారు.



